www.eenadupratibha.net

# టీఎస్ టెట్ మోడల్ పేపర్
## పేపర్ - 1

సమయం: 2 గం. 30 ని. మార్కులు: 150

## PART – I

## CHILD DEVELOPMENT AND PEDAGOGY

**1.** ఒక ఉపాధ్యాయుడు ఇంటివద్ద విద్యార్థులు చదివే సమయానికి, పరీక్షల్లో పొందే మార్కులకు మధ్య ఉండే సంబంధాన్ని తెలుసుకోవడంలో విద్యార్థుల ఏకాగ్రత ఏ చరం?

1) స్వతంత్ర చరం 2) పరతంత్ర చరం 3) జోక్య చరం 4) ఏదీకాదు

**2.** కిందివారిలో సమస్యాపూరిత వ్యక్తులకు సంబంధించి సరికాని లక్షణాన్ని గుర్తించండి.

1) పాఠశాలకు సరిగా హాజరుకానివారు

2) హఠం చేసేవారు

3) సిగ్గుపడనివారు

4) పాఠ్యాంశాలను అధ్యయనం చేయడంలో లోపం ఉన్నవారు

**3.** కిందివాటిలో పెరుగుదలకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) పెరుగుదల ఒక దశలో ఆగిపోతుంది.

2) అనువంశికత ప్రధానపాత్ర పోషిస్తుంది.

3) పెరుగుదల వికాసానికి కచ్చితంగా దారితీస్తుంది.

4) శారీరక మార్పులను సూచిస్తుంది.

**4.** రామయ్య, సీతమ్మ అసాధారణ ప్రజ్ఞ ఉన్నవారు. వీరి సంతానం సాధారణ ప్రజ్ఞ కలిగి ఉండటం గ్రెగర్ మెండల్ నియమాల ప్రకారం?

1) సారూప్యత నియమం 2) వైవిధ్య నియమం 3) ప్రతిగమన నియమం 4) మందబుద్ధి వికాసం

**5.** సాంఘిక వికాసంలో ముఠాదశ ఏ దశలో ఏర్పడుతుంది?

1) శైశవ దశ 2) పూర్వబాల్య దశ 3) ఉత్తరబాల్య దశ 4) కౌమార దశ

**6.** విద్యార్థి ఏ దశలో అవాస్తవిక, కాల్పనిక సమస్యల గురించి ఆలోచించి వాటికి తగిన పరిష్కారాన్ని చెప్పగలడు?

1) ఇంద్రియ చాలక దశ 2) పూర్వ ప్రచాలక దశ

3) మూర్త ప్రచాలక దశ 4) అమూర్త ప్రచాలక దశ

**7.** 'సార్వత్రిక వ్యాకరణం' (Universal Grammar) కిందివారిలో ఎవరికి సంబంధించింది?

1) వైగాట్‌స్కీ 2) నోమ్ ఛోమ్‌స్కీ 3) జీన్ పియాజే 4) కార్ల్ రోజర్స్

**8.** విద్యార్థి శారీరక వయసు 70 నెలలు, మానసిక వయసు 84 నెలలు. అయితే విద్యార్థి ప్రజ్ఞా లబ్ధి ఎంత?

1) 75 2) 100 3) 110 4) 120

**9.** కాలంతో సంబంధం లేకుండా పూర్తిచేసే ప్రజ్ఞా పరీక్షలను ఏమంటారు?

1) వేగ పరీక్షలు 2) శక్తి పరీక్షలు 3) నిష్పాదన పరీక్షలు 4) శాబ్దిక పరీక్షలు

www.eenadupratibha.net

**10.** డ్రాయింగ్ క్లాసులో మనోజ్ కుమార్ అందరికంటే ముందుగా డ్రాయింగ్‌ను పూర్తిచేయడం?

1) సహజ సామర్థ్యం 2) అభిరుచి 3) వైఖరులు 4) వైయక్తిక భేదాలు

**11.** 'పర్సనాలిటీ' ఏ భాషా పదం?

1) ఇంగ్లిష్ 2) లాటిన్ 3) గ్రీక్ 4) అరబిక్

**12.** రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో చోటు దక్కించుకోలేని విద్యార్థి కళాశాల మొదటి ర్యాంకు తెచ్చుకోవడం ఏవిధమైన రక్షక తంత్రం?

1) ప్రతిగమనం 2) విస్థాపనం 3) ప్రక్షేపణం 4) పరిహారం

**13.** కిందివాటిలో అభ్యసనం కాని అంశాలను గుర్తించండి.

1) ఈత 2) నడవడం 3) సైకిల్ తొక్కడం 4) ఏదీకాదు

**14.** గణిత ఉపాధ్యాయుడి పట్ల భయం వల్ల గణితంలో వెనకబడి ఉండటం అనేది ఏ నిబంధనకు చెందింది?

1) సామాన్యీకరణం 2) విచక్షణా నియమం

3) ఉన్నత క్రమ నిబంధనం 4) కార్యసాధక నిబంధనం

**15.** కార్యసాధక నిబంధనం థారన్‌డైక్ ఏ నియమంపై ఆధారపడి ఉంటుంది?

1) సంసిద్ధతా నియమం 2) అభ్యాస నియమం

3) ఫలిత నియమం 4) సాదృశ్య నియమం

**16.** 'సోషల్ లెర్నింగ్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్: సైకాలజీ ఆఫ్ మోడలింగ్' రచయిత ఎవరు?

1) మిల్లర్ 2) బండూరా 3) డిల్లార్డ్ 4) కోఫ్కా

**17.** కిందివాటిలో వైగాట్‌స్కీకి సంబంధంలేని అంశం?

1) స్కిమాటా 2) MKO 3) ZPD 4) స్కఫోల్డింగ్

**18.** బ్రూనర్ సిద్ధాంతంలోని నాలుగు అంశాల్లో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) సింహావలోకనం 2) సన్నద్ధత

3) విషయ నిర్మాణం 4) వరుసక్రమం, పునర్బలనం

**19.** ఒక స్థితిలో జరిగిన అభ్యసనం పూర్తిగా లేదా పాక్షికంగా మరొక స్థితిలో జరిగే అభ్యసనానికి అనుప్రయుక్తం కావడమే అభ్యసన బదలాయింపు. సుధారాణి బాగా వంటచేయగలదు, పాఠాలు చెప్పగలదు. ఇది ఏ రకమైన అభ్యసన బదలాయింపు?

1) అనుకూల బదలాయింపు 2) ప్రతికూల బదలాయింపు

3) శూన్య బదలాయింపు 4) ద్విపార్శ్వ బదలాయింపు

**20.** రెండో తరగతి చదువుతున్న కోమలి 25 ఎక్కాలు, 15 రైమ్స్ అనర్గళంగా చెప్పింది. అయితే కోమలి స్మృతిని గుర్తించండి.

1) దీర్ఘకాలిక 2) తార్కిక 3) క్రియాత్మక 4) బట్టీ

**21.** 6వ తరగతి చదువుతున్న సునీత ఒక పద్యాన్ని 100% నేర్చుకుంది. అయితే 20 నిమిషాల తర్వాత ఆమెకు ఎంత శాతం గుర్తుంటుంది?

1) 47% 2) 50% 3) 53% 4) 66%

**22.** సుభాషిణి ఈ రోజు వరల్డ్ జాగ్రఫీ పాఠాన్ని పూర్తిగా నేర్చుకుంది. ఇండియన్ జాగ్రఫీ పాఠాలను పునఃస్మరణం చేయడంలో ఆమె ఆటంకాలను ఎదుర్కొంది. అయితే ఇది ఏ రకమైన అవరోధం?

1) పురోగమన అవరోధం 2) తిరోగమన అవరోధం

3) అనుపయోగ స్మృతి క్షయం 4) పురోగమన అవరోధం, తిరోగమన అవరోధం

**23.** లక్ష్మీనారాయణ అనే ఉపాధ్యాయుడు రోణంకి గోపాలకృష్ణలా ఐఏఎస్ పాసవ్వాలని కష్టపడి సివిల్స్ పరీక్షకు ప్రిపేర్ అవడమనేది ఏ రకమైన ప్రేరణ?

1) అంతర్గత ప్రేరణ 2) బహిర్గత ప్రేరణ 3) సామాజిక ప్రేరణ 4) సాధనా ప్రేరణ

**24.** కిందివాటిలో భావావేశ రంగానికి చెందని అంశం ఏది?

1) గ్రహించడం 2) ప్రతిస్పందించడం 3) విశ్లేషించడం 4) విలువకట్టడం

**25.** 'బోధించాల్సిన అంశాన్ని గుర్తించి, ఆ అంశాన్ని కొన్ని చిన్న చిన్న భాగాలుగా విభజించి ఒక వరుసక్రమంలో ఏర్పాటుచేసుకుని బోధించే శాస్త్రీయ పద్ధతి కార్యవిశ్లేషణ' అని బుద్ధిమాంద్యుల కార్యక్రమాల గురించి చెప్పింది ఎవరు?

1) మెకర్తీ 2) డగ్లస్ 3) శామ్యూల్ కిర్క్ 4) డన్

**26.** సాధారణంగా దృష్టి లోపాన్ని గుర్తించడానికి వైద్యులు స్నెలెన్స్ చార్ట్ పరీక్ష లేదా ఏఐఐఎమ్ఎస్ (AIIMS) చార్ట్ పరీక్షను ఉపయోగిస్తారు. అయితే స్నెలెన్స్ చార్టులో అక్షరాలు ఎన్ని వరుసల్లో రాసి ఉంటాయి?

1) 10 2) 7 3) 6 4) 8

**27.** విద్యాహక్కు చట్టం – 2009 ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల బాలలందరికీ ఉచిత నిర్బంధ విద్య పొందే హక్కు ఉంటుందని తెలియజేసే సెక్షన్ ఏది?

1) 13 2) 10 3) 7 4) 3

**28.** స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (SMC) ఏర్పాటు గురించి ప్రస్తావించిన సెక్షన్ ఏది?

1) 17 2) 19 3) 21 4) 25

**29.** ఎడ్యుకేషనల్ రిసోర్స్ సెంటర్ (ERC)కు సంబంధించి ఏ ఆర్టికల్ ప్రకారం బాలలందరూ ఎలాంటి వివక్ష లేకుండా హక్కులను అనుభవిస్తారు?

1) 12 2) 8 3) 4 4) 2

**30.** CRCలోని ఆర్టికల్ 28 ఏ హక్కును తెలియజేస్తుంది?

1) సామాజిక భద్రతా హక్కు 2) చదువుకునే హక్కు

3) ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆరోగ్యాన్ని పొందే హక్కు 4) యుద్ధ సంఘర్షణ, సన్నివేశాల్లో బాలల హక్కులు

## PART – II

## TELUGU (LANGUAGE – I)

**31 – 35:**

ఆకాశంబున నుండి శంభుని శిరం, బందుండి శీతాద్రి, సు
శ్లోకంబైన హిమాద్రి నుండి భువి, భూలోకంబునందుండి య
స్తోకాంభోధిఁ బయోధి నుండి పవనాంధోలోకముం జేరె గం
గా కూలంకష పెక్కు భంగులు వివేక భ్రష్ట సంపాతముల్.

**31.** ఈ పద్యంలో కవి ఏ నది గురించి వర్ణించారు?

1) గంగా 2) యమున 3) గోదావరి 4) కృష్ణా

**32.** ఈ పద్యం ద్వారా కవి ఏ విషయాన్ని తెలియజేశాడు?

1) గంగానది ప్రయాణం 2) గంగానది పుట్టుక

3) వివేకభ్రష్టుని పతనం 4) వివేకవంతుడి పయనం

**33.** గంగానది పయనం ఎక్కడ ప్రారంభమైంది?

1) శివుడి శిరస్సు 2) ఆకాశం 3) భూమి 4) పాతాళం

**34.** పవనాంధోలోకం అంటే?

1) స్వర్గం 2) ఆకాశం 3) భూమి 4) పాతాళం

**35.** ఈ పద్యం ఏ ఛందస్సులో ఉంది?

1) ఉత్పలమాల 2) చంపకమాల 3) శార్దూలం 4) మత్తేభం

**36 – 40:**

విద్యార్థికి క్రమ శిక్షణ అవసరం. ఒక పద్ధతి ప్రకారం తన పనులన్నీ తానే చేసుకోవాలి. ఇతరులపై ఆధారపడకూడదు. కవిత్వం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం ఈ అయిదింటినీ లలిత కళలు అంటారు. విజయనగర రాజుల్లో గొప్పవారైన శ్రీకృష్ణదేవ రాయలకు ఈ కళలంటే చాలా ఇష్టం. ఆయన ఆస్థానంలో కవులు, గాయకులు, నాట్యకారులు, చిత్రకారులు, శిల్పులు ఎక్కువగా ఉండేవారు. వారు తమ కళలను అద్భుతరీతిలో ప్రదర్శించి రాజు మన్ననలను పొందేవారు. కళలకు మానవుడి హృదయాన్ని స్పందింపజేసే స్వభావం ఉంటుంది. కళలను ఎవరైతే ఆనందించలేరో వారిని రాయి లాంటి జడ పదార్థమని చెప్పవచ్చు.

**36.** విద్యార్థికి ఏది అవసరం?

1) చదువు 2) క్రమశిక్షణ 3) సంపాదన 4) గౌరవం

**37.** లలిత కళలు అంటే?

1) కవిత్వం, సంగీతం 2) నృత్యం, శిల్పం 3) చిత్రలేఖనం 4) అన్నీ

**38.** కళలను ఆనందించలేని వారిని ఏమంటారు?

1) రాజులు 2) రాణులు 3) జడపదార్థాలు 4) దండనాయకులు

**39.** కళలకు ఉండే స్వభావం ఎలాంటిది?

1) హృదయాన్ని స్పందింపజేసేది

2) జీవితాన్ని చిగురింపజేసేది

3) బతుకుకు ఆధారం

4) రాజులను ప్రభావితం చేసేది

**40.** ఈ గద్యంలో పేర్కొన్న రాజు ఏ వంశానికి చెందినవాడు?

1) సంగమ 2) సాళువ 3) తుళువ 4) అరవీటి

**41.** 'నరకంలో హరిశ్చంద్రుడు' అనే నాటకాన్ని ఎవరు రచించారు?

1) శ్రీరంగం శ్రీనివాసరావు 2) నార్ల వెంకటేశ్వరరావు

3) ఏడిద కామేశ్వరరావు 4) కొడవటిగంటి కుటుంబరావు

**42.** 'మధు పర్కాలు' అంటే అర్థం ఏమిటి?

1) తేనెలో కలిపి ఇచ్చే రొట్టె 2) పెళ్లిలో ఇచ్చే నూతన వస్త్రాలు

3) రాజుకు సమర్పించే బహుమతులు 4) ఏవీకావు

**43.** ప్రసిద్ధి చెందిన సాక్షి వ్యాసాలను ఎవరు రచించారు?

1) పానుగంటి లక్ష్మీనరసింహం 2) ఇంద్రగంటి మోహనకృష్ణ

3) గురజాడ అప్పారావు 4) గిడుగు రామ్మూర్తి

**44.** 'జానపదుని జాబులు' ఎవరు రచించారు?

1) బోయి భారతి
2) బోయి భీమన్న
3) గుమ్మన్నగారి లక్ష్మీ నరసింహశర్మ
4) ఓల్గా

**45.** మూడు మాత్రల కాలంలో ఉచ్చరించేవి ఏవి?

1) ఓష్ఠ్యాలు
2) దంత్యాలు
3) ప్లుతాలు
4) అచ్చులు

**46.** భూతకాలిక అసమాపక క్రియను ఏమంటారు?

1) శత్రర్థకం
2) సమాపక క్రియ
3) క్త్వార్థం
4) చేదర్థకం

**47.** సూర్యుడు ఉదయిస్తాడు, గాలి వీస్తుంది అనే వాక్యాలు ఏ క్రియకు చెందుతాయో గుర్తించండి.

1) వర్తమానకాల క్రియ
2) తద్ధర్మక క్రియ
3) సంప్రార్థనార్థక క్రియ
4) భవిష్యత్కాల క్రియ

**48.** కిందివాటిలో ఔప విభక్తులు/ ఉప విభక్తులు?

1) ఇ
2) టి
3) తి
4) అన్నీ

**49.** 'వాళ్లు మంచివాళ్లు' ఇది ఏ వాక్యం?

1) క్రియారహిత వాక్యం
2) క్రియాసహిత వాక్యం
3) తద్ధర్మకసహిత వాక్యం
4) విచక్షణాసహిత వాక్యం

**50.** ఒక సమాపక క్రియ ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అసమాపక క్రియలు ఉండే ఆ వాక్యాన్ని ఏమంటారు?

1) సంశ్లిష్ట వాక్యం
2) సామాన్య వాక్యం
3) సంయుక్త వాక్యం
4) హేత్వర్థక వాక్యం

**51.** 'ఆ పరివ్రాజకుడు సెప్పగా విని మిక్కిలి ఖిన్నుడయితిని' దీని అర్థాన్ని వ్యావహారిక భాషలో తెలపండి.

1) ఆ మునివర్యులు చెప్పగా మిక్కిలి ఖిన్నుడయ్యాను.
2) ఆ స్వామివారు చెప్పగా చాలా ఖిన్నుడయ్యాను.
3) ఆ సన్యాసి చెప్పగా విని చాలా బాధపడ్డాను.
4) ఆ దాసోత్తముడు చెప్పగా చాలా కలత చెందాను.

**52.** గోంగూరను తెలంగాణ మాండలికంలో ఏమని పిలుస్తారు?

1) గోంగూర
2) గోగాకు
3) పుంటికూర
4) చెప్పాకు

**53.** కిందివాటిలో భిన్నమైన సంధి?

1) జశ్త్వ సంధి
2) అత్వసంధి
3) యడాగమ సంధి
4) ద్విరుక్తటకార సంధి

**54.** 'ఏ + విధం' ఏ సంధి?

1) ఆమ్రేడిత సంధి
2) త్రికసంధి
3) ప్రాతాది సంధి
4) పుంప్వాదేశ సంధి

**55.** 'తురగం' నానార్థాలు గుర్తించండి.

1) పద్మం, హృదయం, ఇంగువ
2) దేహం, గుర్రం, పద్మం
3) గుర్రం, హృదయం
4) దారం, స్వభావం, అల్లెతాడు

**56.** మాతృ భాష అంటే?

1) తల్లి ఒడిలో నేర్చుకునేది
2) అప్రయత్నంగా నేర్చుకునేది
3) తల్లి నేర్చుకున్న భాష
4) ప్రయత్న పూర్వకంగా నేర్చుకునేది

**57.** 'పర భాషా మాధ్యమంలో విద్యా బోధన సోపానాలు లేని సౌధం లాంటిద'ని ఎవరన్నారు?

1) మహాత్మా గాంధీ
2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) మాక్స్ ముల్లర్
4) ఆర్.హెచ్. దవే

**58.** సమస్తం నుంచి వ్యవస్థానికి అనే సూత్రంగా రూపొందిన బోధనా పద్ధతి?

1) ఖండ పద్ధతి
2) పూర్ణ పద్ధతి
3) పఠన పద్ధతి
4) చర్చా పద్ధతి

**59.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) కిండర్ గార్డెన్‌లో ఉపాధ్యాయుడు నిర్ణయించిన నిమిషాల పీరియడ్‌ల కృషి జరుగుతుంది.
2) మాంటిస్సోరి పద్ధతిలో వ్యవధి 45 నిమిషాలు.
3) కిండర్ గార్డెన్‌లో నిర్ణీత సామగ్రిని నిర్ణీత పద్ధతుల్లో ఉపయోగించాలి.
4) మాంటిస్సోరి పద్ధతుల్లో శిశువులకు స్వేచ్ఛ ఎక్కువ.

**60.** కిందివాటిలో వ్యష్టి పద్ధతి?

1) ప్రాజెక్టు పద్ధతి
2) డాల్టన్ పద్ధతి
3) కిండర్‌గార్డెన్ పద్ధతి
4) ప్రదర్శనా పద్ధతి

## PART – III

## ENGLISH (LANGUAGE – II)

**61.** Raju's mother went to ......... bring Vegetables. Identify the correct option to complete the sentence.

1) a market
2) an market
3) the market
4) market

**62.** Identify the correctly spelt word.

1) Suspicious
2) Previous
3) Generious
4) Above all

**63.** The teacher is <u>amazed</u> at her talent. Find the correct meaning of the underlined word.

1) Pleased
2) Struck
3) Shocked
4) Wondered

**64.** Manoj is resined person. The opposite of resigned is .......

1) uncultured
2) civil
3) erude
4) super

**65.** One should respect .......... country.

Choose the correct pronoun to fill in the blank.

1) our
2) her
3) his
4) one's

**66.** Durgarao used to walk very fast. The word fast is used as a/an

1) Adjective
2) Adverb
3) Pronoun
4) Noun

**67.** My sister ...... (complete) her PG next year. Choose the correct form of the verb given here.

1) Completes
2) Completed
3) Will have Completed
4) had Completed



www.eenadupratibha.net

**68.** Choose the right verbs to fill in the blanks. After I ......... dinner, I ........ TV for a while.

1) had finished, watched
2) had, had watching
3) had finish, has watched
4) finished, watching

**69.** The act of producing beautiful hand writing using brush or a special pen.

1) Cardiography
2) Stencilling
3) Hieroplyphics
4) Calligraphy

**70.** The number of voiceless sounds present in the word, "Pronunciation" is .........

1) five
2) two
3) three
4) four

**71 – 75:** Read the following passage. Answer the five questions given below.

Long ago, people had idea that death was like along sleep. But a sleeping person breathes, his heart beats, he moves, he dreams and he will react to a touch or a face. A dead person none of these things.

When a person dies, his heart stops, beating, breathing stops and the dead person no longer reacts or responds. After death, body temperature dropped quickly and the skin feels cold to touch. The blood settles and may appear as bluish patches under the skin. Several hours later the muscles contract and the body stiffens this condition is known as Rigor mortis. Later still, the dead muscles relax and body becomes Limagain. Because the human body is made up of billions of living cells, death nearly always occurs in stages. As the heart stops beating and the blood stops circulating, cells in all parts of the body die. Cells cannot live without oxygen and the food that the blood supplies. The time of dying can be measured in minutes, hours or even days.

**71.** What does a sleeping person do?

1) his heart beats
2) he breathes
3) he moves
4) All of the above

**72.** What happens when a person dies?

1) breathing stops
2) his heart stops beating
3) he no longer react or respond
4) All of the above

**73.** What is the Rigor morits?

Rigor mortisis a condition when after death.

1) Skin becomes cold
2) The body temperature drops
3) Blood settles and may appear as blue patches under the skin
4) All above the all

**74.** Does death occur immediately or in stages?

1) Can't say
2) none
3) in stages
4) Suddenly

**75.** Can cells live with out oxygen and food?

1) Partially
2) Can't say
3) Yes
4) No

**76.** We rarely visit our home, ......... Complete the sentence with the right question tag?

1) don't we
2) do we
3) doesn't we
4) aren't we

**77.** The opposite word of "Visible" is .........

1) Unvisible 2) Non – visible 3) Disvisible 4) Invisible

**78.** In a letter to an officer, the Subscription is .........

1) yours sincerely 2) your's faithfully

3) yours faithfully 4) your's sincerely

**79.** Choose the correct phrase to fill in the blank in the sentence. Mother is busy, She ......... lunch in the kitchen?

1) prepared 2) preparing 3) has prepared 4) will prepare

**80.** Identify the comparitive degree of the sentence. "Shirisha is one of the most beautiful girls".

1) Shirisha is more beautiful than most many other girls.

2) Shirisha is more beautiful than many other girls.

3) Shirisha is not more beautiful than many other girl.

4) Shirisha is clever than any other girls.

**81.** The fire man put out fires.

The phrase "put out" means

1) to postpone 2) to extinguish 3) to bring water 4) to clean water

**82.** Let us sing a song .........?

1) don't we 2) didn't we 3) shall we 4) aren't we

**83.** Rome is **ancient** city.

1) Verb 2) Noun 3) Adjective 4) Adverb

**84.** He **bought** a **new** flat.

1) noun, verb 2) verb, adjective

3) adjective, noun 4) noun, adjective

**85.** I cannot come **tomorrow**.

1) noun 2) adverb 3) adjective 4) conjunction

**86.** Which of the following is not quality of a good test?

1) Validity 2) Reliability 3) Scorability 4) Subjectivity

**87.** TV is example of ...........

1) Audio aids 2) Visual aids

3) Audio – Visual aids 4) Graphic aids

**88.** Which method gives importance to function rather than form?

1) Direct method 2) Bilingual method

3) Reading method 4) Total Physical Responce method

www.eenadupratibha.net

**89.** Match the following.

| | |
|---|---|
| i) The system of sounds | a) Etymology |
| ii) The system of word order | b) Semantics |
| iii) The system of meaning of word | c) Syntax |
| iv) Study of origin of words | d) Phonology |

1) i-c, ii-d, iii-a, iv-b 2) i-d, ii-c, iii-b, iv-a
3) i-a, ii-b, iii-c, iv-d 4) i-d, ii-c, iii-a, iv-b

**90.** A) Deer is drinking water.

B) He is dear to me.

The underlined words are example of

1) Homonym 2) Antonym 3) Synonym 4) Homophone

## PART – IV

## MATHEMATICS – CONTENT

**91.** గడియారంలో సమయం 10 గంటలవుతున్నప్పుడు రెండు ముళ్ల మధ్య కోణం ఎంత?

1) 60° 2) 70° 3) 300° 4) 120°

**92.** సమాన భుజాల పొడవు 8 సెం.మీ.గా ఉండే లంబకోణ సమద్విబాహు త్రిభుజ పరివృత్త వ్యాసార్ధం ఎంత? (సెం.మీ.లలో)

1) $4\sqrt{2}$ 2) $\sqrt{2}$ 3) $8\sqrt{2}$ 4) 4

**93.** 5 సెం.మీ. వ్యాసార్ధం ఉన్న వృత్తకేంద్రం నుంచి 4 సెం.మీ. దూరంలో ఉండే జ్యా పొడవు ఎంత? (సెం.మీ.లలో)

1) 7 2) 6 3) 1.5 4) 8

**94.** సమాంతర చతుర్భుజం నిర్మించడానికి కావాల్సిన స్వతంత్ర కొలతలు?

1) 3 2) 4 3) 2 4) 1

**95.** 180 మీ. పొడవు ఉన్న దీర్ఘ చతురస్రం చుట్టు కొలతకు సమాన చుట్టుకొలత ఉన్న చతురస్ర భుజం 150 మీ. అయితే వాటి వైశాల్యాల నిష్పత్తి?

1) 2 : 3 2) 5 : 6 3) 24 : 25 4) 25 : 24

**96.** r వ్యాసార్ధం ఉన్న కేంద్రం వద్ద x°ల కోణం చేసే సెక్టార్ వైశాల్యం ఎంత?

1) $\frac{x}{360} \times 2\pi r$ 2) $\frac{lr}{2}$ 3) $l + 2r$ 4) $\frac{x}{360} \times \pi r^2$

**97.** n(A) = 4 అయితే Aకు ఉండే క్రమ ఉప సమితుల సంఖ్య?

1) 16 2) 15 3) 17 4) 19

**98.** 9 రాశుల సగటు 45. అందులో ఒకరాశి 24ను 42 అని పొరపాటుగా లెక్కిస్తే సరైన సగటు ఎంత?

1) 47 2) 44.8 3) 43 4) 43.8

**99.** యదార్థ హద్దులపై నిర్మించిన ఆసన్న దీర్ఘ చతురస్రాన్ని ఏమంటారు?

1) కమ్మీరేఖా చిత్రాలు 2) సోపాన చిత్రాలు 3) వృత్తరేఖా చిత్రాలు 4) పౌనఃపున్య బహుభుజి

**100.** A, Bలు కలిసి ఒక పనిని 12 రోజుల్లో పూర్తిచేయగలరు. A ఒక్కడే ఆ పనిని 20 రోజుల్లో పూర్తిచేస్తే B ఒక్కడే ఎన్ని రోజుల్లో పూర్తి చేయగలడు?

1) 30 2) 28 3) 25 4) 22

**101.** ఒక రైలు 40 కి.మీ./గంట వేగంతో ప్రయాణిస్తే గమ్యస్థానాన్ని 11 నిమిషాలు ఆలస్యంగా చేరుతుంది. ఒకవేళ 50 కి.మీ./గంట వేగంతో ప్రయాణిస్తే 5 నిమిషాలు ఆలస్యంగా చేరుతుంది. అయితే ఆ రైలు ప్రయాణించాల్సిన దూరం ఎంత? (కి.మీ.లలో)

1) 4 2) 5 3) 20 4) 15

**102.** ఒక భిన్నంలో లవం, హారం కంటే 6 తక్కువ. లవానికి 3 కలిపితే భిన్నం $\frac{2}{3}$ కు సమానం. అయితే ఆ భిన్నం ఎంత?

1) $\frac{6}{9}$ 2) $\frac{3}{9}$ 3) $\frac{5}{11}$ 4) $\frac{4}{10}$

**103.** a, b, cలు మూడు ధన వాస్తవ సంఖ్యలు, $\frac{a+b-c}{c} = \frac{a-b+c}{b} = \frac{-a+b+c}{a} = 1$ అయితే

$\frac{(a+b \times b+c)(c+a)}{abc}$ విలువ కనుక్కోండి?

1) 1 2) 4 3) 6 4) 8

**104.** a + e = e + a = a అనేది ఏ ధర్మం?

1) తత్సమ 2) సంకలన తత్సమాంశ

3) సంకలన విలోమ 4) విలోమ

**105.** ఒక రెండంకెలున్న సంఖ్యలో రెండు అంకెల మొత్తం 8. ఈ సంఖ్యకు 18 కలిపితే, సంఖ్యలోని అంకెలు తారుమారు అవుతాయి. అయితే ఆ సంఖ్యను కనుక్కోండి?

1) 62 2) 26 3) 53 4) 35

**106.** 5 : 8, 3 : 7ల బహుళ నిష్పత్తి 45 : x అయితే x విలువ ఎంత?

1) 168 2) 128 3) 56 4) 156

**107.** 24 మంది పనివారు ఒక పనిని రోజుకు 6 గంటల చొప్పున పనిచేస్తూ 14 రోజుల్లో పూర్తిచేస్తారు. అయితే 7 గంటల చొప్పున పనిచేస్తూ ఆ పనిని 8 రోజుల్లో పూర్తి చేయాలంటే కావాల్సిన పనివారి సంఖ్య ఎంత?

1) 30 2) 12 3) 24 4) 36

**108.** ఒక ఉంగరం ప్రస్తుత ధర రూ.25,000. ప్రతి ఏడాది దాని ధర 10% చొప్పున తగ్గితే 2 సంవత్సరాల తర్వాత దాని విలువ ఎంత?

1) రూ.20,000 2) రూ.20,250 3) రూ.19,350 4) రూ.22,000

**109.** ఒక వ్యక్తి 2 సైకిళ్లలో ఒక్కో దాన్ని రూ.3000 చొప్పున అమ్మాడు. మొదటిదానిపై 20% లాభం రాగా, రెండోదానిపై 20% నష్టం వచ్చింది. అయితే మొత్తం మీద లాభమా, నష్టమా? ఎంత శాతం?

1) 4% లాభం 2) 4% నష్టం 3) 2% లాభం 4) ఎలాంటి మార్పులేదు

**110.** ఒక గ్రామ జనాభా 6250. గ్రామ జనాభా పెరుగుదల రేటు సంవత్సరానికి 8%గా గుర్తించారు. అయితే 2 ఏళ్ల తర్వాత ఆ గ్రామ జనాభా ఎంత?

1) 6500 2) 7000 3) 7290 4) 7980

**111.** 6 ఏళ్ల కాలంలో అసలు మొత్తానికి రెట్టింపు అయితే ఎన్ని సంవత్సరాల్లో అసలుకు మొత్తం $1\frac{1}{2}$ రెట్లు అవుతుంది?

1) 6 2) 4 3) $2\frac{1}{2}$ 4) 3

**112.** 2791A అనే సంఖ్యను 9 నిశ్శేషంగా భాగిస్తే A విలువ ఎంత?

1) 7 2) 8 3) 9 4) 5

**113.** ఏ కనిష్ఠ సంఖ్యను 48, 60 లతో భాగించగా వరుసగా 38, 50 శేషాలు వస్తాయి?

1) 240 2) 250 3) 230 4) 260

**114.** $\frac{7}{8}$ మీటర్ల పొడవున్న ఒక కడ్డీ ముక్కలుగా విరిగిపోయింది. ఒక ముక్క $\frac{1}{4}$ మీటర్లు పొడవు ఉంటే, రెండో ముక్క పొడవును కనుక్కోండి?

1) $\frac{5}{8}$ మీ. 2) $\frac{3}{8}$ మీ. 3) $\frac{3}{4}$ మీ. 4) $\frac{7}{8}$ మీ.

## MATHEMATICS METHODOLOGY

**115.** యూక్లిడ్ రాసిన 'ఎలిమెంట్స్' అనే గ్రంథంలో అనుపాతానికి చెందిన అంశాలను ఏ భాగంలో పొందుపరిచారు?

1) 4వ 2) 5వ 3) 6వ 4) 3వ

**116.** స్తూపాన్ని నిలువు అంచు వెంబడి కత్తిరించినా, విద్యార్థి దాని నిర్మాణాన్ని చూసి దీర్ఘ చతురస్రం అని పేర్కొన్నాడు. ఇది ఏ లక్ష్యాన్ని సూచిస్తుంది?

1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

**117.** ప్రవచనాలు – సిద్ధాంతాలను రుజువు చేసే మార్గాన్ని తెలిపే పద్ధతి?

1) ఆగమన 2) నిగమన 3) విశ్లేషణ 4) సంశ్లేషణ

**118.** క్యూసినేయర్ పట్టీల ద్వారా

1) పొడుగు, పొట్టి అవగాహన ఏర్పడుతుంది
2) పెద్ద, చిన్న సైజులను పోల్చవచ్చు
3) త్రిభుజాలను ఏర్పరచవచ్చు
4) పెద్ద, చిన్న సంఖ్యలను పోల్చవచ్చు

**119.** హెర్బార్ట్ సోపానాల క్రమం

ఎ. విషయ విశదీకరణ బి. అన్వయం సి. సంసర్గం
డి. సన్నాహం ఇ. పునర్విమర్శ ఎఫ్. సాధారణీకరణం

1) ఎ, బి, సి, డి, ఇ 2) బి, సి, డి, ఇ, ఎఫ్
3) డి, ఎ, సి, ఎఫ్, బి, ఇ 4) డి, ఎఫ్, సి, బి, ఇ

**120.** గణిత పేపర్ తయారీలో 'అనుప్రయుక్తం'కు ఇవ్వాల్సిన భారత్వ శాతం?

1) 20% 2) 28% 3) 12% 4) 40%



www.eenadupratibha.net

## PART – V

## ENVIRONMENTAL STUDIES

**121.** కిందివాటిలో సరికానిది?

1) టైకోగ్రామును సృష్టించిన సంస్థ ఐసీఏఆర్.

2) కీటక నాశకాల దుష్ఫలితాలు తెలిపిన రచయిత్రి రేచల్ కార్సన్.

3) గ్లోరల్ గ్రెయిన్‌గా పేర్కొనేది ఒరైజాసైటైవా.

4) వరిలో తక్కువ నీటితో పండే పంట రకం శ్రీ వరి.

**122.** కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| i) హరిత పాఠశాల అవార్డు | a) మొక్కల రక్షణపట్ల శ్రద్ధ చూపే విద్యార్థులు |
| ii) వన ప్రేమి పురస్కారం | b) గడ్డంపల్లి |
| iii) నిర్మల్ పురస్కార్ | c) గ్రామస్థులకు పర్యావరణంపై అవగాహన |
| iv) నేషనల్ గ్రీన్‌కోర్ | d) 100% పారిశుద్ధ్యం ఉన్న గ్రామం |

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-a, iv-d
3) i-b, ii-a, iii-d, iv-c
4) i-a, ii-b, iii-d, iv-c

**123.** కంబైన్డ్ స్టడీ చేసిన విద్యార్థులు ఒక పోటీ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో అత్యున్నత ర్యాంకులు పొందారు. అయితే ఆ విద్యార్థుల తెలివి తేటలకు మూలస్థానమైన మెదడు ఏది?

1) మధ్య మెదడు 2) ముందు మెదడు 3) వెనుక మెదడు 4) ముస్థిష్క కపాలం

**124.** కిందివాటిలో సరైంది?

1) పెన్సిలిన్‌ను కనుక్కున్న అలెగ్జాండర్ ఫ్లెమింగ్‌కు 1945లో నోబెల్ బహుమతి వచ్చింది.

2) అరియో మైసిన్ ప్లేగు వ్యాధికి మందుగా పని చేసింది.

3) మానవులకు హెలికో బ్యాక్టీరియం పైలోరి వల్ల అల్సర్ వ్యాధి వస్తుంది.

4) అన్నీ

**125.** కీటకాల జనాభా తగ్గిపోవడంతో కింది ఏ పంట సంక్షోభంలో పడుతుందని రైతులు పుష్పాల్లోని పరాగ రేణువులను దూదితో సేకరించి మరొక పుష్పానికి చేరుస్తున్నారు?

1) పత్తి
2) టమాట
3) మిరప
4) పొద్దు తిరుగుడు

**126.** కిందివాటిలో సరైంది?

1) టెలిఫోన్ రేడియేషన్ వల్ల నశించి పోతున్న పక్షి పిచ్చుక.

2) కర్నూలు జిల్లా రోళ్లపాడు వద్ద బట్టమేకపిట్టను గుర్తించారు.

3) తెలంగాణ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి రాబందును గుర్తించేందుకు రూ.2 లక్షల బహుమానాన్ని ప్రకటించింది.

4) అన్నీ

**127.** కీటకాహార మొక్కల్లో జరిగే పోషణ ఏది?

1) స్వయం పోషకాలు 2) పరపోషకాలు 3) పూతికాహారులు 4) సహజీవనం

**128.** కిందివాటిని జతపరచండి.

i) ఆర్నిథాలజీ — a) డాక్టర్ భీమాంట్

ii) మొక్కల పరాగ సంపర్కం — b) సలీం ఆలీ

iii) సైన్స్ సరిదిద్దిన తప్పుల చరిత్ర — c) చార్లెస్ డార్విన్

iv) మానవుడి జీర్ణాశయం — d) కార్ల్ పాపర్

1) i-a, 2-c, 3-d, 4-b
2) 1-b, 2-c, 3-a, 4-d
3) 1-b, 2-c, 3-d, 4-a
4) 1-a, 2-d, 3-b, 4-c

**129.** ధ్వని వేగం 340 మీ./సె.. తరంగ దైర్ఘ్యం 34 మీ. అయితే ధ్వని లక్షణం?

1) పరశ్రవ్యాలు 2) శ్రవ్యాలు 3) అతిధ్వనులు 4) అన్నీ

**130.** రెండు 60 W బల్బులు, మూడు 240 W విద్యుత్ పరికరాలు రోజుకు 3 గంటల చొప్పున పని చేస్తుంటే యూనిట్‌కు రూ.2.75 వంతున అయ్యే నెల బిల్లు?

1) రూ.265.30 2) రూ.267.30 3) రూ.263.70 4) రూ.260.70

**131.** జీర్ణాశయంలో ఉండే ఆమ్లం?

1) HC*l* 2) $CH_3COOH$ 3) $H_2SO_4$ 4) $HNO_3$

**132.** ద్రవరూప లోహం?

1) జింక్ 2) పాదరసం 3) తగరం 4) సీసం

**133.** కిందివాటిలో అత్యధిక కెలోరిఫిక్ విలువ ఉండే ఇంధనం?

1) పెట్రోలు 2) హైడ్రోజన్ 3) బయోగ్యాస్ 4) సీఎన్‌జీ

**134.** కిందివాటిలో సరికానిది?

1) ఫ్యూరర్ హైమన్ డార్ఫ్ 1940లో తెలంగాణ వచ్చి చెంచులు, కొండరెడ్లు, గోండ్లపై అధ్యయనం చేశాడు.
2) ఆదిమానవ ప్రారంభ ఆనవాళ్లు 9000 సంవత్సరాల కిందటే బెలూచిస్థాన్, 5000 సంవత్సరాల కిందట కశ్మీర్, 4000 సంవత్సరాల కిందట బిహార్‌లో లభించాయి.
3) మహబూబ్‌నగర్ జిల్లా అమ్రాబాద్‌లో రాతి గొడ్డలి బయల్పడింది.
4) నల్గొండ జిల్లా ఏలేశ్వరంలో సూక్ష్మ రాతి పనిముట్లు లభించాయి.

**135.** కిందివాటిలో సరికానిది?

1) ప్రాచీన భారతదేశానికి చెందిన మేధావి పాణిని.
2) సంస్కృతంలో మొదటి వ్యాకరణ గ్రంథం అష్టాధ్యాయి.
3) సంస్కృతంలో మొదటి పద్య కావ్యం సౌందర్యనందనం.
4) సంస్కృతంలో మొదటి నిఘంటువు అమరకోశం.

**136.** కిందివాటిలో సరికానిది?

1) కాకతీయుల మతం – వీరశైవం
2) కాకతీయుల రేవుపట్టణం – మోటుపల్లి
3) ఓరుగల్లు పట్టణాన్ని నిర్మించింది – గణపతి దేవుడు
4) రాయగజకేసరి బిరుదు – రుద్రమదేవి

**137.** కిందివాటిలో మహ్మద్ కులీకుతుబ్‌షాకు సంబంధం లేనిది?

1) పురానాపూల్ వంతెనను నిర్మించాడు.

2) హైదరాబాద్ నగరాన్ని నిర్మించాడు.

3) మక్కా మసీదు, జామా మసీదు నిర్మించాడు.

4) 1591లో ప్లేగు వ్యాధి నిర్మూలనకు చిహ్నంగా చార్మినార్ కట్టించాడు.

**138.** కిందివాటిలో అక్షరాజ్య కూటమి (AXIS Powers) లో లేని దేశం ఏది?

1) జర్మనీ 2) జపాన్ 3) ఇటలీ 4) ఫ్రాన్స్

**139.** కిందివాటిలో తప్పుగా ఉన్న దాన్ని గుర్తించండి.

1) వరంగల్ కోటలో జాతీయ జెండా ఎగరవేస్తున్న బత్తిని మొగిలయ్యను రజాకార్లు కాల్చి చంపారు.

2) ముసునూరు రామచంద్రారెడ్డిపై ప్రజల తరపున అనేక కేసులు వాదించింది కొండా లక్ష్మణ్ బాపూజీ.

3) దొడ్డి కొమరయ్యను కాల్చి చంపడం వల్ల తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమైంది.

4) 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న మొదటి తరం జాతీయ నాయకుడు రామచంద్రారెడ్డి.

**140.** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ప్రస్తుతం ఎంత మంది ఉద్యోగులు ఉన్నారు?

1) 40 వేలు 2) 50 వేలు 3) 56 వేలు 4) 64 వేలు

**141.** భారత ముసాయిదా రాజ్యాంగంలోని నిబంధనలు, షెడ్యూళ్ల సంఖ్య?

1) 315, 8 2) 395, 8 3) 415, 10 4) 444, 12

**142.** దక్షిణ భారతదేశంలో పొడవైన నది?

1) నర్మదా 2) తపతి 3) గోదావరి 4) కృష్ణా

**143.** నైలునది ఏ సరస్సులో జన్మిస్తుంది?

1) విక్టోరియా 2) టాంగాన్యిక్ 3) చాద్ 4) గామి

**144.** కాలుష్యం వల్ల మానవ జీవితంపై ఉండే చెడు ప్రభావాలను ప్రాగుక్తీకరిస్తాడు అనేది ఏ లక్ష్యం?

1) జ్ఞానం 2) అవగాహన

3) వినియోగం 4) నైపుణ్యం

## METHODOLOGY

**145.** దర్పణాలు, కటకాలు, వాయు సూత్రాలు ఏ శాస్త్రాల ఆధారంగా ఉన్నాయి?

1) విజ్ఞాన శాస్త్రం – భౌగోళిక శాస్త్రం 2) సైన్స్ – చరిత్ర

3) సైన్స్ – గణితం 4) సైన్స్ – రాజనీతి శాస్త్రం

**146.** ఎడ్గార్‌డేల్ అనుభవాల శంకువులో ఉపాధ్యాయుడు అనుసరించకూడని మార్గం?

ఎ) అమూర్తం – పెరుగుదల బి) అమూర్తం – తగ్గుదల

సి) మూర్తం – పెరుగుదల డి) మూర్తం – తగ్గుదల

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

**147.** 'విద్యార్థి తన బాధ్యతలు స్వీకరిస్తాడు' అనేది ఏ లక్ష్యం?

1) అభిరుచి 2) ప్రశంస 3) నైపుణ్యం 4) వైఖరి

www.eenadupratibha.net

**148.** రెండు పరస్పర సంబంధాలున్న విషయాల మధ్య ఎలాంటి సంబంధం ఉందో తెలుసుకోవడానికి తోడ్పడే గ్రాఫ్?

1) కమ్మీ గ్రాఫ్ 2) రేఖీయ గ్రాఫ్

3) మూర్త గ్రాఫ్ 4) వృత్త గ్రాఫ్

**149.** ఆస్ట్రేలియా ఖండంపై జ్ఞానం పరీక్షించదలచిన ఉపాధ్యాయుడు మ్యాప్ పాయింటింగ్‌పై కూడా ప్రశ్నలు ఇస్తే లోపించిన లక్షణం?

1) సప్రమాణత 2) విశ్వసనీయత

3) లక్ష్యాత్మకత 4) ఆచరణాత్మకత

**150.** జాతీయ విద్యా విధానం – 1986లోని పది మౌలిక సూత్రాల్లో లేనిది ?

1) భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర.

2) భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక వాదం.

3) జాతీయ సమైక్యత, సంస్కృతి, చరిత్ర వారసత్వం.

4) సాంఘిక అవరోధాలు కల్పించడం.

## సమాధానాలు

1-3; 2-3; 3-3; 4-2; 5-3; 6-4; 7-2; 8-4; 9-2; 10-1; 11-1; 12-4; 13-2; 14-3; 15-3; 16-2; 17-1; 18-1; 19-3; 20-4; 21-3; 22-2; 23-2; 24-3; 25-1; 26-1; 27-4; 28-3; 29-4; 30-2; 31-1; 32-3; 33-2; 34-4; 35-3; 36-2; 37-4; 38-3; 39-1; 40-3; 41-2; 42-2; 43-1; 44-2; 45-3; 46-3; 47-2; 48-4; 49-1; 50-1; 51-3; 52-3; 53-1; 54-2; 55-3; 56-2; 57-2; 58-2; 59-2; 60-2; 61-4; 62-4; 63-4; 64-1; 65-4; 66-2; 67-3; 68-1; 69-4; 70-3; 71-4; 72-4; 73-4; 74-3; 75-4; 76-2; 77-4; 78-3; 79-2; 80-1; 81-2; 82-3; 83-3; 84-2; 85-2; 86-4; 87-3; 88-4; 89-2; 90-4; 91-3; 92-1; 93-2; 94-1; 95-3; 96-4; 97-2; 98-3; 99-2; 100-1; 101-3; 102-2; 103-4; 104-2; 105-4; 106-1; 107-4; 108-2; 109-2; 110-3; 111-4; 112-2; 113-3; 114-1; 115-2; 116-3; 117-4; 118-4; 119-3; 120-4; 121-3; 122-3; 123-2; 124-4; 125-4; 126-4; 127-1; 128-3; 129-1; 130-2; 131-1; 132-2; 133-2; 134-4; 135-3; 136-3; 137-1; 138-4; 139-4; 140-4; 141-1; 142-3; 143-1; 144-3; 145-3; 146-2; 147-4; 148-2; 149-1; 150-4.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీసర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net